


# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శనివారం, 27 ఏప్రిల్ 2024




## సంక్షేమ పథకాలకు జగన్ తాత డబ్బులు ఇవ్వడం లేదు



* జగన్ పంచుతున్నది ప్రజల డబ్బు, పన్నుల డబ్బు
* అప్పులు తెచ్చి.. అబద్దాలు ఆడుతూ ప్రచారం చేశాడు
* కూటమి ప్రభుత్వంలో సంపద సృష్టితో అద్భుత సంక్షేమం
* కులాలు, మతాల మధ్య గొడవలు పెట్టి ఆనందించే వ్యక్తి జగన్
* ఆఖరికి సొంత చెల్లి కట్టుకున్న చీర రంగు గురించీ దిగజారి మాట్లాడుతున్నాడు
* ఇలాంటి వ్యక్తి మన ఇంట్లోని వారికి ఎలా రక్షణ కల్పిస్తాడు?
* గులకరాయి నిందితులు దొరికినప్పుడు, అంతర్వేథి రథం నిందితులు ఎందుకు దొరకలేదు?
* రైతాంగం సమస్యలు తీర్చేలా కూటమి పాలన
* 30వ తేదీన విడుదల చేసే కూటమి మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు న్యాయం
* రాజోలు నియోజకవర్గం మలికిపురం వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'కూటమి ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఇప్పటి కంటే మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేస్తాం. జగన్ ఇప్పుడేమీ సొంత ఆస్తులు ప్రజలకు ఇవ్వడం లేదు. జగన్ తాతలు సంపాదించిన ఆస్తులు ప్రజలకు పెట్టడం లేదు. రాష్ట్రంలో సంపద సృష్టించకుండా, మన మీద అప్పులు చేసి పాలన సాగిస్తూ ఘన కార్యం చేస్తున్నట్లు చెబుతున్నాడ'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలన్నా కచ్చితంగా సంపద సృష్టి ఉండాలని తెలిపారు. సంపద సృష్టించే బాధ్యత ప్రభుత్వానిది.. పాలకులది, దీన్ని మరిచి అప్పులు చేసి, సంక్షేమం అంటూ జగన్ ఊదరగొట్టడం ఆపాలని చెప్పారు. జగన్ పంచే డబ్బు ప్రజల డబ్బు.. ప్రజలు పన్నులు కడుతున్న డబ్బు.. కూటమి ప్రభుత్వంలో ఏ సంక్షేమ పథకం ఆగిపోదని భరోసా ఇచ్చారు. శుక్రవారం రాజోలులో నిర్వహించిన వారాహి విజయభేరీ యాత్ర సభలో కూటమి అమలాపురం ఎంపీ అభ్యర్థి శ్రీ హరీష్ మాధుర్, రాజోలు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ దేవ వరప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "యువతకు డీఎస్సీ నోటిఫికేషన్ లేదు. ఉపాధి లేదు. ఏమైనా అంటే సంక్షేమం అంటూ, బటన్ నొక్కానని కాలక్షేపం చేస్తూ రాష్ట్ర భవిష్యత్తును జగన్ నాశనం చేశాడు. వైఎస్ జగన్ పాలనలో ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నిస్తే వారి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు అడ్డగోలుగా నమోదు చేశారు. అమరావతి రాజధాని కావాలని మాట్లాడిన ఎస్సీల మీదనే ఏకంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిన చరిత్ర ఈ ప్రభుత్వానిది. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. గొంది గ్రామంలో మంచి నీటి చెరువు పక్కన రొయ్యల చెరువు తవ్వకాన్ని అడ్డుకుంటే యువతపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు. తాటిపాక గ్రామంలో కొన్ని గొడవలు జరిగితే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి వేధించారు. అకారణంగా, అన్యాయంగా చట్టాన్ని వాడుకుని కేసులు పెట్టడం అన్యాయం, అక్రమం. రాజ్యాంగం అందరికి తగిన రక్షణ కల్పించింది. దాన్ని ఉల్లంఘించే హక్కు ఎవరికీ లేదు. జగన్ పాలనలో మాత్రం రాజ్యాంగ విరుద్ధమైన, విధ్వంసకరమైన పాలన సాగింది.

*** సొంత చెల్లినీ, తల్లినీ వదలని దిగజారుడు వ్యక్తి జగన్**

సొంత చెల్లి శ్రీమతి షర్మిల గారు ఏ రంగు చీర కట్టుకున్నారో మాట్లాడే నీచమైన దిగజారుడు స్థితికి జగన్ వచ్చాడు. ఆమె వేసుకున్న వస్త్రాలపై బహిరంగ సభల్లో మాట్లాడే పరిస్థితికి వచ్చాడు. ఏ రంగుల చీర కట్టుకోవాలో చెబుతున్నాడు. వివేకానంద రెడ్డి గారి హత్య గురించి అడిగితే సొంత చెల్లిని తిట్టిస్తున్నాడు. ఆమె వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నాడు. ఇలాంటి వ్యక్తి రేపు మన ఇంట్లోని మహిళలకు ఎలా రక్షణ కల్పిస్తాడు. వైసీపీ మళ్లీ వస్తే రాష్ట్రంలో మహిళలకు భద్రత ఉండదు. రైతులకు బతుకు ఉండదు. మహిళల అదృశ్యం మీద మాట్లాడని వ్యక్తి, మహిళల మీద అఘాయిత్యాలు జరిగినా మాట్లాడని వ్యక్తి మహిళలకు ఏం రక్షణ కల్పిస్తాడో ఆలోచించాలి.



*** కోనసీమ గొడవల్లో ఎ1 నిందితుడు మంత్రి వెనుక తిరుగుతున్నాడు**


ఎప్పుడో మంచి చేసిన బ్రిటీష్ అధికారి, శ్వేత జాతీయుడు సర్ అర్థర్ కాటన్ నే గుండెల్లో పెట్టుకుంటాం. అలాంటిది దేశం కోసం, జాతి కోసం తుది వరకు ఆలోచించిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును జిల్లాకు పెట్టొద్దని ఎందుకు గొడవలు చేస్తాం. వైసీపీ నాయకుడి ఆలోచనలు మొదటి నుంచి కులాల మధ్య, మతాల మధ్య గొడవలు పెడితే పాలన గురించి ప్రజలు పట్టించుకోరు. ఏం చేసినా చెల్లుతుంది అనేలా ఉన్నాయి. దీంతో కోనసీమ గొడవల్లో రెండు సామాజిక వర్గాలకు గొడవలు పెట్టడానికి పన్నాగం పన్నారు. అమలాపురం వేదికగా కుల గొడవలు పెట్టాలని వైసీపీ ప్రయత్నించింది. పెద్ద విధ్వంసం చేయాలని పన్నాగం పన్నారు. కోనసీమ గొడవల్లోని ఏ1 నిందితుడు సాయి అనే వ్యక్తి నేడు వైసీపీ మంత్రి విశ్వరూప్ వెనుక ఎన్నికల ప్రచారంలో ఉన్నాడు. అంటే వాళ్లే గొడవలు సృష్టించి, మనలో అలజడి రేపాలని చూశారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేసే వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాల్సిందే.


కొనసాగింపు 2వ పేజీలో...


## అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకుల నియామకం

శతఘ్ని న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల పరిశీలకులను అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియమించారు. ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున 19 నియోజకవర్గాలకు పరిశీలకులు పనిచేయనున్నారు. వీరు ఆయా నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వంతో సమన్వయం చేసుకొని, పార్టీ గెలుపు కోసం విస్తృతంగా పనిచేస్తారు.

1. పాలకొండ : శ్రీమతి పాలవలస యశస్వినీ, శ్రీ వంపూరు గంగులయ్య
2. నెల్లిమర్ల : శ్రీ రెడ్డి అప్పలనాయుడు, శ్రీ పిసిని చంద్రమోహన్
3. పెందుర్తి : శ్రీ సయ్యద్ జిలానీ, శ్రీమతి పి. ఉషాకిరణ్
4. యలమంచిలి : శ్రీ బూరగడ్డ శ్రీకాంత్, శ్రీ పెడాడ రామ్మోహనరవు
5. విశాఖ సౌత్ : శ్రీ ముత్తా శశిధర్, శ్రీమతి అంగ ప్రశాంతి
6. అనకాపల్లి : శ్రీమతి పడాల అరుణ, శ్రీ పెతకంశెట్టి శ్యామ్
7. కాకినాడ : శ్రీ షేక్ రియాజ్, శ్రీ చింతా సురేష్
8. రాజానగరం : శ్రీ వై.శ్రీనివాస్, శ్రీ నేరెళ్ల సురేష్
9. పి.గన్నవరం : శ్రీ పెదపూడి విజయ్ కుమార్, శ్రీ పీలా రామకృష్ణ
10. రాజోలు : శ్రీ నాయుబ్ కమల్, శ్రీ గేదెల చైతన్య
11. ఉంగుటూరు : శ్రీ గడసాల అప్పారావు, శ్రీ పీవీఎస్ఎన్ రాజు
12. తాడేపల్లిగూడెం : శ్రీ మల్లినీడి తిరుమలరావు, శ్రీ కిరణ్ రాయల్
13. భీమవరం : శ్రీ బోనబోయిన శ్రీనివాసయాదవ్, శ్రీ భవానీ రవికుమార్
14. నరసాపురం : శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, శ్రీమతి ఘంటశాల వెంకటలక్ష్మి
15. పోలవరం : శ్రీమతి రావి సౌజన్య, శ్రీ మైఘోర్సు మహేష్
16. నిడదవోలు : శ్రీ బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్
17. అవనిగడ్డ : వడ్రాణమ్ మార్కేండేయబాబు, శ్రీ మండలి రాజేష్
18. రైల్వేకోడూరు : శ్రీ చిలకం మధుసూదన రెడ్డి, శ్రీ రాందాస్ చౌదరి
19. తిరుపతి : శ్రీ అతికారి కృష్ణ, కాయగూరల లక్ష్మీపతి

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

శనివారం, 27 ఏప్రిల్ 2024









*** వ్యక్తిగత గొడవలు కులానికి ఆపాదించొద్దు**

వ్యక్తిగతంగా కొందరు వ్యక్తులు గొడవ పడితే ఆ మొత్తం గొడవను రెండు కులాల మధ్య గొడవలుగా చేయడం సరికాదు. రామచంద్రపురం నియోజకవర్గంలో గతంలో తోట త్రిమూర్తులుకు, మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ కు పడేది కాదు. అలాగే విజయవాడలో గతంలో శ్రీ వంగవీటి రంగా గారికి, నెహ్రూ గారికి పడేది కాదు. ఇలాంటి వ్యక్తిగత గొడవలన్నీ కులాల మధ్యకు తీసుకొస్తే సమాజం విచ్ఛిన్నమవుతుంది. వారికి ఉన్న వ్యక్తిగత విషయాలు ప్రజలందరి సమస్య ఎలా అవుతుంది. కులాల మధ్య విచ్ఛిన్నత వస్తే సమాజం ముందుకు నడవడం కష్టమవుతుంది. మనుషులుగా పుట్టింది ఒకరికి ఒకరు సాయం చేసుకుంటూ ముందుకు నడవడానికి మాత్రమే. కులాల మధ్య చిచ్చులాటలతో గొడవలు పడటానికి మాత్రం కాదు. మనుషుల మధ్య పరస్పర సహకారం అవసరం.

*** జగన్ పట్టుకోవాలనుకుంటే నిమిషాల్లో నిందితులను పట్టుకోగలడు**

జగన్ కు చిన్న గులకరాయి తగిలితే నిందితులను పట్టకోగలిగారు. ఆఘమేఘాల మీద గుర్తించారు. అలాంటిది ఎంతో ప్రాశస్త్యం ఉన్న అంతర్వేది రథం తగులబెట్టిన వారిని ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టుకోలేకపోయింది. కొన్ని రోజులు ఎవరో పిచ్చోడు తగులబెట్టాడు అన్నారు.. కొన్నిరోజులు తేనెపట్టు కోసం కొట్టారని చెప్పారు. బాధ్యత గల ప్రజా ప్రతినిధులు దీన్ని మరుగునపెట్టేలా ప్రయత్నించారు. జగన్ గులకరాయి నిందితుడిని వెంటనే పట్టుకున్న యంత్రాంగం.. అంతర్వేది రథం దగ్ధం విషయంలో ఎవరినీ ఎందుకు గుర్తించలేదు. అంటే జగన్ పట్టుకోవాలంటే పట్టుకోగలడు. కాని అతడు మత, కుల గొడవలు పెట్టి ఆనందించాలి కాబట్టి పట్టుకోరు. మనలో మన మధ్య గొడవలు పెట్టే దుష్ట పరిపాలన ఆగాలి. జగన్ వెళ్లిపోయే సమయం అయింది. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రభుత్వం మారుతోందని ప్రజలు స్వచ్ఛందంగా చెబుతున్నారు.

*** రైతు సమస్యలను ఏడాదిలోగా తీరుస్తాం**



చాలామంది బయట నుంచి చూసేవారు పచ్చని కోనసీమకు లోటేముంది అనుకుంటారు. పక్కనే గోదారి పారుతోంది కాని పుష్కలంగా మంచి నీళ్లు దొరకడం లేదు. రైతాంగం క్రాప్ హాలీ డే పరిస్థితి వచ్చింది. అందరికీ పట్టెడన్నం పెట్టే అన్నపూర్ణకు కష్టకాలం నన్ను కదిలించింది. అన్నం పెట్టే రైతాంగానికి కూటమి ప్రభుత్వం బలంగా నిలబడుతుంది. 2022లో కోనసీమలో రైతులు పంట విరామం ప్రకటించారు. 13 మండలాల్లో క్రాప్ హాలీ డే ప్రకటించారు. సాగు పెట్టుబడులు పెరిగి, గిట్టుబాటు ధర రాక ఎకరాకు రూ.25 వేలు నష్టం వస్తోందని, అదే కౌలు రైతుకు రూ.45 వేల నష్టం వస్తోందని వారు పంట విరామం చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు భరోసా కేంద్రాలు పనిచేయడం లేదు. కౌలు గుర్తింపు కార్డులు లేవు. కాలువల్లో పూడిక తీతలు లేవు. ఏటిగట్ల పటిష్టికరణ లేదు. ధాన్యం రంగు మారితే తీసుకోవడం లేదు. కాలువ గట్ల మీద చెత్త పోస్తున్నారు. దీంతో నది కలుషితం అవుతోంది. కాలువలు పూడిక తీయక మురుగునీరు అంతా పంటల మీదకు వస్తోంది. దీంతో అన్ని విధాలా రైతులు నష్టపోతున్నారు. ఓ రైతుగా రైతు కష్టం నాకు తెలుసు. కూటమి ప్రభుత్వం రాగానే సంవత్సరంలోగా రైతులకు కావాల్సిన పనులు చేస్తాం. వారికి సాగును లాభదాయకంగా చేసే బాధ్యత తీసుకుంటాం. గతంలో చక్కగా పనిచేసిన నీటి తీరువా సంఘాలను జగన్ చంపేశాడు. కూటమి ప్రభుత్వంలో వాటిని పునరుద్ధరిస్తాం. వాటికి ఎన్నికలు పెడతాం. పూడికలు, కాలువ మరమ్మతులు చేసేవారు. ఆయా కాలానికి తగినట్లుగా సాగునీటి సంరక్షణ ఎలా చేయాలనేది చర్చించి, నిర్ణయం తీసుకునేవారు. ఆ వ్యవస్థను చంపేసి ఇష్టానుసారం జగన్ నిర్ణయాలు తీసుకున్నాడు. ధవళేశ్వరం అంతర్వేది కాలువలో డ్రైనేజీ కలవడం వల్ల పంటలు చచ్చిపోయే పరిస్థితి. పంటలకు తగిన మద్దతు ధర పెంచే బాధ్యత తీసుకుంటాం. వైసీపీ ప్రభుత్వంలో పండించిన పంటకు డబ్బులు ఎప్పుడిస్తారో తెలియడం లేదు. కూటమి ప్రభుత్వం రాగానే సకాలంలో రైతులకు సొమ్ము అందించేలా బాధ్యత తీసుకుంటాం. రైతు సమ్మె చేస్తే కనీసం ప్రజాప్రతినిధులు రాలేదు. ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతులకు రుణాలిచ్చే కో ఆపరేటివ్ సెక్టార్ ను వైసీపీ భ్రష్టు పట్టించింది. రైతాంగానికి సంబంధం లేని వ్యక్తిని తీసుకొచ్చి ఆగ్రో సంస్థకు ఛైర్మన్ ను చేశారు. రైతు బిడ్డగా నేను మాట ఇస్తున్నాను. మీకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పరిష్కరించేలా చూస్తాను.

*** కోనసీమను కొంగుబంగారంగా తీర్చిదిద్దుతాం**

కోనసీమ సమస్యలను పరిశీలించే సమయం ఇవ్వండి. మీ ఇంట్లోవాడిగా రాజకీయాల్లోకి వచ్చాను. మోరి, మోరిపాడు గ్రామాల నుంచి జీడిపిక్కల కుటీర పరిశ్రమ గుర్తించి వసతులు కల్పిస్తాం. వశిష్ట వారధి కోనసీమ వాసుల 40 ఏళ్ల నాటి కల. కోనసీమలో రైలు కూత వినిపించాలి. కోటిపల్లి, నరసాపురం రైలు లైను పూర్తయ్యేలా చూస్తాం. కోటిపల్లి – నరసాపురం రైల్వే లైనులో పచ్చటి కొబ్బరి చెట్ల మధ్య నుంచి రైలు వెళ్తుంటే కేరళ, రాజస్థాన్ తరహాలో పర్యాటకం అభివృద్ధి అవుతుంది. అంతర్వేదిలో మత్స్యకారులకు ఫిషింగ్ హార్బర్ వచ్చేలా కృషి చేస్తాం. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఇండియా రీజినల్ కార్యాలయం ఇక్కడే నెలకొల్పేలా యువతకు ఉపాధి మెరుగయ్యేలా చూస్తాం. ఆధ్యాత్మిక క్షేత్రాల టూరిజం డవలప్ చేస్తాం. లాభాలు లేకుండా లంచాలు లేకుండా పనిచేసే ప్రభుత్వం తెస్తాం. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు రాజోలులో ఎక్కువ. వారు ఏజెంట్ల చేతిలో మోసాలకు గురి కాకుండా వారికి ప్రత్యేకంగా ఓ సహాయక కేంద్రం తీసుకొస్తాం. గల్ఫ్ వెళ్లేవారికి ఎలాంటి నైపుణ్యం నేర్చుకుంటే మంచి ఉపాధి దొరుకుతుందో గుర్తించి వారికి తగిన విధంగా నైపుణ్యవంతులుగా తయారు చేస్తాం. కోనసీమలో సినిమా స్టూడియోలు అభివృద్ధి కావాలి. గోదావరి తీరాన్ని అభివృద్ధి చేస్తే సినిమాలు చేసుకోవడానికి చాలామంది వస్తారు. దీంతో ఇక్కడ ఉపాధి పెరుగుతుంది షూటింగ్ అవసరాలకు అనువుగా తీర్చిదిద్దుతాం. అంతర్వేది దేవస్థానం భూములు అన్యాక్రాంతం అవుతున్నా యి. దేవుడి మాన్యాలు ఎవరు ముట్టుకున్నా వారి తలలు ఎగిరిపోతాయి. రాజోలును స్మార్ట్ సిటీ చేస్తామని ఓఎన్జీసీ, గెయిల్ చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై మేం బాధ్యత తీసుకుంటాం. ఓఎన్జీజీసీ, గెయిల్ పైపులైన్లు లీకులను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి ప్రజల ఆరోగ్యానికి నష్టం కలగకుండా చూస్తాను. అవసరం అయితే నేను ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలతో మాట్లాడుతాను. లీకులు ఎక్కడున్నాయో పరిశీలన చేసి, దానికి ఓ పరిష్కారం చూపించే బాధ్యత తీసుకుంటాను. ఆయిల్ కాలుష్యాన్ని తగ్గించే బాధ్యత, ఆరోగ్యం కాపాడే బాధ్యత మేం తీసుకుంటాం.



*** వైసీపీ పెట్టే ఉప్మాలకు, కాఫీలకు ఆశపడకండి**

జగన్ ప్రజల సొంత ఆస్తులను దోచుకోవడానికి ప్లాన్ వేశాడు. మన సొంత పట్టా పాస్ పుస్తకాల మీద ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉండాలి కానీ ఈయన చిత్రం వేసుకున్నాడు. డిజిటలైజ్ పేరుతో చాలా అక్రమాలు జరుగుతాయి. ఎవరి ఆస్తి ఎవరి పేరు మీద ఉంటుందో తెలియని పరిస్థితి ఉంటుంది. వైసీపీకి ఓటేస్తే మన నాశనం మనం కొనితెచ్చుకున్నట్లే. మన మీద మనం పెట్రోలు పోసుకొని తగులబెట్టుకున్నట్లే. 30వ తేదీన కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తాం. అన్ని వర్గాలకు, అన్ని రంగాలకు ఊతమిచ్చేలా మేనిఫెస్టో ఉంటుంది. మేనిఫెస్టో హామీలన్నీ పూర్తిగా అమలు అయ్యేలా నేను బాధ్యత తీసుకుంటాను. మన సొంత ఆస్తి పత్రాల మీద ఆయన చిత్రాలు వేసుకున్నాడు అంటే.. వాళ్లు పెట్టేవాళ్లు.. మనం వాళ్ల కింద అడుక్కునే వాళ్లు అనే నియంత తరహా ఆలోచన జగన్ ది. రాష్ట్రం గురించి ఆలోచించి ముందుకు రండి.. వైసీపీ వాళ్లు పెట్టే ఉప్మాకో, కాఫీకో అమ్ముడయ్యే వాళ్లు కొందరు ఉంటారు. వాళ్లలాగే మనం అమ్ముడుపోవద్దు. ప్రజలకు అభయం ఇచ్చే నాయకత్వం వస్తే, ప్రజలు బలంగా నిలబడటానికి ముందుంటారు. భీమ్లానాయక్ సినిమాకు జగన్ చాలా అవాంతరాలు సృష్టించాడు. ఈయనను బతిమిలాడితే, తలవంచితే అప్పుడు రిలీజ్ చేయడానికి సిద్ధపడ్డాడు. అన్నా జగనన్న అని నేను అంటానని అనుకున్నాడు. కాని నేను ఆత్మగౌరవంతో బతికేవాడిని. ఆత్మగౌరవం తగ్గితే తల తెంచుకునేవాడిని కాబట్టే బలంగా నిలబడ్డాను.

*** రాపాక ఇల్లు తప్ప రాజోలుకు ఒరిగిందేమీ లేదు**

40 మంది ఎర్రచందనం స్మగ్లర్లను పిఠాపురంలో దింపారని తెలుస్తోంది. మిథున్ రెడ్డి కొందరితో మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో ఎవరు వేలు పెట్టినా ఊరుకోం అంటున్నాడు. వీళ్లు మాత్రం అన్ని చోట్ల వేలు పెట్టొచ్చు. మీరు ఓ చేయి ఎత్తితే మేం లక్ష చేతులు ఎత్తుతాం. వైసీపీ పాలనలో స్థానిక ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ 5 ఎకరాల్లో ఇళ్లు కట్టుకోవడం మినహా రాజోలుకు చేసిందేమీ లేదు. సెంటు స్థలం భూములు విషయంలో 4, 5 రెట్లు ఎక్కువకు పరిహారం పొందారు. రూ.కోట్ల అవినీతి జరిగింది. నది పరివాహక ప్రాంతాల్లో ఇళ్లు ఇచ్చారు. ఇసుక బెదిరింపులు, ఇనుము కూడా ఈ ఎమ్మెల్యే బెదిరించి తీసుకున్నాడు. అంతర్వేది రథం దగ్ధం అయితే కనీసం మాట్లాడలేదు. సఖినేటిపల్లికి అగ్నిమాపక వాహనం కావాలని అడగలేకపోయాడు. మలికిపురం కళాశాల భూములపై కన్నేశాడు. రూ.500 కోట్లు విలువున్న భూములు దోచేయడానికి మెల్లగా ప్రయత్నం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి అవినీతిపరుడ్ని రోడ్డు మీదకు లాక్కొస్తాం. చింతలమోరిలో చెరువులు తవ్వకాలు చేస్తున్నారు. దీంతో తాగునీటి కాలుష్యం అధికం అవుతోందని తెలుస్తోంది. కనీస అవసరాలు తీర్చని దుస్థితి ఈ ప్రభుత్వంలో ఉంది. రాబోయేది కూటమి ప్రభుత్వం. ప్రజల ప్రభుత్వం. ప్రతి ఒక్కరికీ అండగా నిలిచే ప్రభుత్వాన్ని తెచ్చుకొందాం. కూటమి అభ్యర్థులకు సంపూర్ణంగా నిలబడదాం. ఎంపీగా సైకిల్ గుర్తుకు, ఎమ్మెల్యేగా గాజుగ్లాసు గుర్తుకు బలంగా ఓటేయాలి'' అని కోరారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 27 ఏప్రిల్ 2024




# జనసేనాని రాకతో జనసంద్రమైన ద్రాక్షారామం



* యానాం నుంచి భారీ ర్యాలీ
* గ్రామ గ్రామాన హారతులతో స్వాగతం
* జన సైనికుల కేరింతలు, పూల వర్షం మధ్య శ్రీ పవన్ కళ్యాణ్ రోడ్ షో
* రామచంద్రపురం నియోజకవర్గంలో వారాహి విజయ భేరి సభ

శతఘ్ని న్యూస్: పంచారామ క్షేత్రం ద్రాక్షారామం జన సైనికుల జయజయధ్వానాలతో దద్దరిల్లింది. వీర మహిళల కేరింతలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల హర్షధ్వానాలతో రామచంద్రపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారాహి విజయభేరీ యాత్ర నిర్వహించారు. యానాం నుంచి ద్రాక్షారామం మధ్య గ్రామ గ్రామాన ప్రజలు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి హారతుల స్వాగతం పలికారు. 18 కిలోమీటర్ల ప్రయాణం గంటన్నరకుపైగా సాగడంతో వారాహి విజయభేరీ సభకు పది నిమిషాల సమయం మాత్రమే మిగిలింది. అయితే సుమారు 8 గ్రామాల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారు రోడ్ షో నిర్వహించి కూటమి పక్షాలను, ప్రజలను ఉత్సాహపరిచారు.

* రాజోలు గడ్డ.. జనసేన అడ్డా..

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాజోలు, రామచంద్రపురం నియోజకవర్గాల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పర్యటించారు. సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో రాజోలు నియోజకవర్గం మలికిపురం చేరుకున్న ఆయన అక్కడ జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. రాజోలు గడ్డ.. జనసేన అడ్డా.. అని నిరూపిస్తూ జన ప్రభంజనం మధ్య వారాహి సభ సాగింది. వీర మహిళలు హారతులు పట్టి స్వాగతం పలుకగా కూటమి ప్రభుత్వం వచ్చాక తమ సమస్యలు పరిష్కరించాలంటూ మోరి, మోరిపాడు జీడిపిక్కల కార్మికులు వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం అశేష జనవాహనిని ఉద్దేశించి ప్రసంగించారు.

* యానాం – ద్రాక్షారామం మధ్య కిక్కిరిసిన రహదారులు

అక్కడి నుంచి రామచంద్రపురం నియోజకవర్గానికి బయలుదేరారు. రాజోలు, అమలాపురం, ముమ్మిడివరం మీదుగా దారి పొడుగునా జనసేన శ్రేణుల ర్యాలీలు, హారతుల స్వాగతం మధ్య యానాం చేరుకున్నారు. యానాంలో రామచంద్రపురం నియోజకవర్గ జనసైనికులు బాణసంచా పేలుళ్లు, జనసేన జెండాల రెపరెపలతో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి స్వాగతం పలికారు. అక్కడి నుంచి వేలాది బైకులతో భారీ ర్యాలీగా సుంకరపాలెం, చింతాకులవారిపేట, ఇంజరం, కోలంక, ఉప్పుమిల్లి, కుయ్యేరు, బాలాంత్రం, ఎర్రపోతవరం, వేగయ్యపేట తదితర గ్రామాల మీదుగా ద్రాక్షారామం సభకు తరలివెళ్లారు. గ్రామగ్రామాన ఆడపడుచులు జనసేనానికి హారతులు పట్టగా, ప్రజలు మద్దతుగా పెద్ద సంఖ్యలో రోడ్ల మీదకు వచ్చారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని పూలు, పూలదండలతో ముంచెత్తారు. రహదారులన్నీ జనసైనికులు, వీర మహిళలతో కిక్కిరిసిపోవడంతో యానాం, ద్రాక్షారామం మధ్య 18 కిలోమీటర్ల ప్రయాణానికి గంటన్నర సమయం పట్టింది. ప్రతి ఒక్కరికీ అభివాదం చేసుకుంటూ, ప్రతి ఆడపడుచు ఇచ్చిన హారతి స్వీకరిస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు సాగారు. అప్పటికే ద్రాక్షారామం వారాహి విజయభేరీ సభా ప్రాంగణం వేలాది మంది జనసైనికులు, టీడీపీ, బీజేపీ కార్యకర్తలు, ప్రజలతో నిండిపోగా ర్యాలీ కారణంగా సభ ముగింపుకి కేవలం 10 నిమిషాల సమయం మాత్రమే మిగిలింది. వచ్చిన వెంటనే వేదిక మీదకు ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూనే ప్రసంగించారు. అసెంబ్లీ, పార్లమెంటు బరిలో ఉన్న కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



## 27వ తేదీ పిఠాపురంలో శ్రీ వరుణ్ తేజ్ ఎన్నికల ప్రచారం






శతఘ్ని న్యూస్: జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోటీ చేస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో ప్రముఖ సినీ హీరో, మెగా ప్రిన్స్ శ్రీ కొణిదెల వరుణ్ తేజ్ గారు శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. చేబ్రోలు పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్ గారు శ్రీ వరుణ్ తేజ్ ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గొల్లప్రోలు రూరల్ మండలం తాటిపర్తిలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రచారం మొదలు పెట్టి వన్నెపూడి మీదుగా కొడవలి, చందుర్తి మీదుగా దుర్గాడ చేరుకుంటారు. ఎన్నికల ప్రచార ర్యాలీ, రోడ్ షో, సమావేశాల్లో శ్రీ వరుణ్ తేజ్ గారు ప్రసంగిస్తారు. జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ శ్రేణులు, పిఠాపురం నియోజకవర్గం ప్రజలు ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీ అజయ్ గారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు శ్రీ పంచకర్ల సందీప్, శ్రీ జ్యోతుల శ్రీనివాస్, శ్రీ పిల్లా శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిరమైన కూటమి ప్రభుత్వం రాబోతోంది

* యువతరం ఆక్రోశం ఓట్ల రూపంలో చూపించాలి
* ఆడబిడ్డల రక్షణకు పెద్దపీట వేస్తాం
* పొత్తు ధర్మం పాటించి పరస్పరం సహకరించుకుందాం
* ద్రాక్షారామం వారాహి విజయభేరి యాత్ర బహిరంగ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'ఈసారి రాష్ట్రంలో సుస్థిర, సమర్థవంతమైన పాలన రావాలి. ప్రజల కష్టాలను మనసుతో అర్థం చేసుకునే పాలన, యువతకు ఉపాధి కల్పించే పాలన రావాలి. మళ్లీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పురోగమనం దిశగా సాగాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాల'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామంలో వారాహి విజయభేరి యాత్ర బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "వైసీపీ దోపిడీని అరికట్టి ఆ పార్టీని ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైంది. 18 రోజుల్లో రాబోతున్న ఎన్నికల్లో యువతరం వారి కోపం, ఆక్రోశాన్ని అంతా ఓట్ల రూపంలో బలంగా చూపించాలి. అన్ని రంగాలను నాశనం చేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఈ ప్రభుత్వం కచ్చితంగా ఇంటికి వెళ్లబోతోంది. వచ్చేది కూటమి ప్రభుత్వమేనని రాష్ట్రంలో స్పష్టమైన సంకేతాలు వస్తున్నాయి. రాబోయే ప్రభుత్వంలో జనసేన కీలక పాత్ర పోషిస్తుంది. ఇప్పటి వరకు మనసుతో అర్థం చేసుకున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాను. ఒక సామాన్యుడి వేదన ఎలా ఉంటుందో అసెంబ్లీలో గళం వినిపిస్తాను. ముఖ్యంగా ఆడబిడ్డలకు పూర్తిస్థాయి రక్షణ బాధ్యతలను కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. దానికే మొదటి ప్రాధాన్యం ఇస్తాం. ఈ ఎన్నికల్లో రామచంద్రపురం నియోజకవర్గం నుంచి మొదట జనసేన పోటీ చేస్తుందని అనుకున్నాం. అయితే పొత్తు ధర్మంలో భాగంగా తెలుగుదేశం పార్టీకి ఈ సీటు కేటాయించాల్సి వచ్చింది. యువకుడు, ఉత్సాహవంతుడు శ్రీ వాసంశెట్టి సుభాష్ గారికి జన సైనికులు అండగా నిలబడాలి. పొత్తు ధర్మంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జనసేనకు అండగా నిలుస్తోంది. జన సైనికులు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి. బీజేపీ కూడా మనకు సహకరిస్తోంది. వచ్చేది కచ్చితంగా కూటమి ప్రభుత్వమే... వైసీపీ అవినీతి కోటలను బద్దలు కొడుతున్నాం. అమలాపురం లోక్ సభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా శ్రీ హరీష్ మాధుర్, రామచంద్రపురం శాసనసభ స్థానానికి కూటమి అభ్యర్థిగా శ్రీ వాసంశెట్టి సుభాష్ , మండపేట నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా శ్రీ వేగుళ్ళ జోగేశ్వరరావు పోటీ చేస్తున్నారు. వీరిని భారీ మెజార్టీతో గెలిపించాల"ని కోరారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఏప్రిల్ 2024





## ఎన్నికల ప్రచారంతో దూసుకెళ్తున్న బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం 34, 35వ వార్డులలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ ఇసుక మట్టిని అమ్మేస్తున్నాడు. పేదల చెల్లించిన టాక్స్ లను కబ్జా చేస్తున్నారు. 13 జిల్లాలు 60 మంది సలహాదారులు. రేషన్ వాహనాల కొనుగోలు రూ.675 కోట్లలో 150 కోట్లు లంచాలకే పోయింది. రంగులకు ఎనిమిది వందల కోట్లు ఖర్చు. ఈ సొమ్ముతో ఎన్ని పట్టణాలు అభివృద్ధి చేయవచ్చో తెలుసా! 108 పట్టణాల్లో రూ.100 కోట్లతో ఎనిమిది మున్సిపాలిటీలు అభివృద్ధి. డబుల్ ఇంజన్ ప్రభుత్వం రాబోతోంది. నా తండ్రి ఆర్టీసీ డ్రైవర్. ఓట్లు అడిగే స్థాయికి వచ్చే మంటే ప్రజల బిక్షే. లంచం తీసుకోలేదని ప్రమాణం చేయి, అవినీతి లేని ప్రజాస్వామ్యం కావాలి. అవినీతి లేని అధికారులు కావాలన్నారు. కుటుంబాల మధ్య కలహాలు పెట్టి వాటిని సెటిల్మెంట్ పేరుతో రూ.20 లక్షలు సొమ్ములు దోచుకున్న వ్యక్తి కొట్టు సత్యనారాయణ అని ప్రభుత్వం పైన స్థానిక మంత్రిగా ఉన్న కొట్టు సత్యనారాయణ పైన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## రాజోలులో వైసిపి పార్టీకి షాక్

శతఘ్ని న్యూస్: రాజోలు: జనసేన టీడిపి బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి దేవ వర ప్రసాద్ సమక్షంలో రాజోలు మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్, గ్రామ శాఖ బోనం సుబ్బు, తోలేటి వెంకన్న, ఎంపీటీసీ కుడిపూడి గణేశ్వరరావు ఆధ్వర్యం లో కూనవరం వైసిపి పార్టీ గ్రామ శాఖ అద్యక్షులు బోనం వేంకటేశ్వర రావు పార్టీకి రాజీనామ చేసి అతని అనుచరులు బోనం నానాజీ, బోనం నాగబాబు, మల్లిపూడి సురేష్ కుమార్ తదితరులు జనసేన పార్టీలో చేరారు.



## రామగుండం నియోజకవర్గంలో జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: రామగుండం నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి ఆర్ కే సాగర్ సూచనల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ యూత్ కోఆర్డినేటర్ సుద్దాల అనురాగ్ రాజ్ ని జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన ఆర్గనైసింగ్ కార్యదర్శి మంథని శ్రవణ్ ఆధ్వర్యంలో సుద్దాల అనురాజు మరియు వారితో పాటు యూత్ సభ్యులకు జనసేన పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. అనురాజు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో జనసేన పార్టీని రామగుండం నియోజకవర్గంలో ప్రతి డివిజన్లో పార్టీని ముందు తీసుకెళ్తూ సైనికుడిగా పనిచేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మోతే రవికాంత్, బండారి తిరుపతి, తుంగపల్లి కుమార్, బండారి సంతోష్, సాయి, తెగుట్ల మనోజ్, గూరాళ్ల మనోజ్, అతిశయి, శోభిత్, రోహిత్, వినయ్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి బొలిశెట్టితోనే సాధ్యం!

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం: పట్టింపాలెం, వీరంపాలెం, బంగారు గూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ వర్మ విచ్చేసి ఉమ్మడి అభ్యర్థులతో గ్రామాలలో ప్రచారం జోరుగా సాగించారు. శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ రోడ్ల వ్యవస్థపై, డ్రైనేజీల వ్యవస్థపై ప్రభుత్వాన్ని కడిగి పడేశారు. అంతేకాకుండా గ్రామాల్లో నిధులు పక్క ద్రోవ పట్టించడం సంక్షేమాలు గాలికి వదిలేయడం ఈ వైసీపీ ప్రభుత్వానికి చెందిందన్నారు. ఇక కొట్టు సత్యనారాయణనిచిల్లరి కొట్టు అని ఎద్దేవా చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఈ చిల్లర కొట్టు గురించి తెలియని ప్రజలు లేరని ఈయన చేసే లూటీ ఎలాంటిదంటే ఇల్లు కట్టు చిల్లర కొట్టు అనే దోరణలో ఈ ఐదు సంవత్సరాలు ముందుకు తీసుకెళ్లి వాళ్ళ ఖజానా నింపుకొని ప్రజలను నట్టేట ముంచేసారని యగ్ధవా చేశారు. బొలిశెట్టి శ్రీనివాస్ గురించి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఓడిపోయిన ప్రజల మధ్యనే ఉంటూ కరోనా సమయంలో కొన్ని కోట్లతో సేవా కార్యక్రమాలు చేస్తూ రఘురాం కృష్ణంరాజు సహకారంతో ఎంపీ నిధులనుంచి రెండు కోట్ల రూపాయల గ్రామాల అభివృద్ధికి తోడ్పడిన వ్యక్తి మన బొలిశెట్టి అని ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థిగా కమలం గుర్తుకు ఓటు వేసి కూటమి ఎమ్మెల్యే అభివృద్ధిగా బొలిశెట్టి శ్రీనివాస్ గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆ గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వలవల బాబ్జి, ఈతకోట తాతాజీ, ముళ్ళపూడి బాపిరాజు, అడపా ప్రసాద్, పరిమి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రుద్రంపేట పంచాయితీలో ముఖ్య నాయకులు సమావేశం



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రుద్రంపేట పంచాయితీలో జనసేన – టిడిపి – బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిస్తున్న ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం. జనసేన, టిడిపి, బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ ని మరియు ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ గారిని అత్యధిక మెజార్టీతో ఎలా గెలిపించాలో.. ప్రచారంలో ఎటువంటి మెలకువలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలో.. ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు సూచనలు సలహాలు తెలియజేసిన అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాంరెడ్డి.

## గ్రామ గ్రామానికి గాజుగ్లాస్ “టీ క్యాంప్” 2వ రోజు




శతఘ్ని న్యూస్: అవనిగడ్డ నియోజకవర్గం: మోపిదేవి మండలం, మెరకనపల్లి గ్రామంలో జనసంకల్ప యాత్ర టీం ఆధ్వర్యంలో “టీ క్యాంప్” మరియు మజ్జిగ పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జనసేన పార్టీ యువ నాయకులు వల్లభనేని అనుదీప్ గారు విచ్చేసి గ్రామస్థుల ఆధ్వర్యంలో “టీ క్యాంప్” కార్యక్రమం ప్రారంభించారు అనంతరం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న మహిళలను కలిసి గ్రామ ప్రధాన సమస్యలు తెలుసుకుని వాటిని ప్రజా ప్రభుత్వం రాగానే నెరవేరుస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.. దయ చేసి వచ్చే ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి గారికి మరియు అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ గారికి రెండు ఓట్లు గాజు గ్లాస్ కి వేసి గెలిపించండి అని గ్రామస్థులను అభ్యర్థించారు.. మన మండలంలో ఉన్న 13 గ్రామ పంచాయతీలల్లో ఈ టీ క్యాంప్ కార్యక్రమం మే 10వ తారీకు వరకు ప్రతి రోజు జరుగుతుంది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 27 ఏప్రిల్ 2024




# 18వ డివిజన్ గొల్లాయి గూడెంలో సంకల్ప యాత్ర



శతఘ్ని న్యూస్: ఏలూరు: నవ్యాంధ్ర పునర్నిర్మాణం, రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు పునాది రెండూ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి అభ్యర్ధి బడేటి చంటి విశ్వాసం వ్యక్తం చేశారు. వివిధ కార్యక్రమాలు, సభలు, సమావేశాలతో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు కూటమి ఉమ్మడి అభ్యర్ధి బడేటి చంటి.. కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపుతూ, ప్రజలలో చైతన్యం కల్పిస్తూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి గత వైభవాన్ని తీసుకువచ్చేలా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు.. ఈ క్రమంలో ఏలూరులోని 18వ డివిజన్ గొల్లాయిగూడెంలో నిర్వహించిన సంకల్పయాత్రలో బడేటి చంటి ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, మాజీ ఊడ చైర్మెన్ మధ్యాహ్నపు బలరాం తో కలిసి పాల్గొన్నారు.. ఇంటింటికీ తిరిగి స్థానిక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.. టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకందించి, ఆయా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.. వారికి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా సంకల్ప యాత్రలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ.. ఈరోజు 18వ డివిజన్ గొల్లయిగూడెం ప్రాంతంలో ప్రజాసంకల్పయాత్ర కి విచ్చేసినటువంటి పెద్దలు సోదరులు, జనసేన టిడిపి బిజెపి బలపరిచినటువంటి అభ్యర్థి చంటి గారికి, మాజీ ఊడ చైర్మన్ మధ్యాహ్నపు బలరాం గారికి వేదికపై ఉన్నటువంటి పెద్దలకు ఇక్కడికి విచ్చేసిన సోదరీ సోదరీమణులకు, మరియు బిజెపి నాయకులకు అందరికీ కూడా పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.. మనకు ఇంకా కొద్ది రోజుల సమయం మాత్రమే ఉందని మరి ఈరోజున ఏలూరు అంతా కూడా జల్లెడు పట్టి ప్రతి గుమ్మాన్ని కూడా తిరిగి ప్రతి ఒక్క సమస్యలపై ప్రజలను చైతన్యం పరుస్తున్నారు బడేటి చంటి గారు.. ఈరోజు ఉన్నటువంటి దుర్మార్గమైనటువంటి, ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని, మరి ఈరోజున అన్ని రకాలుగా కూడా ఈ రాష్ట్రం అగాధంలో ఉందని అన్నారు.. రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ కష్టాలు పాలు చేసే దిక్కుతోచని పరిస్థితిలో జరుగుతున్నటువంటి ప్రత్యేకమైన ఎలక్షన్ ఇవి.. ఈ ఎలక్షన్స్ లో రేపు 13వ తారీఖున జరిగినటువంటి అసెంబ్లీ పార్లమెంటు ఎలక్షన్లో రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేసి అసెంబ్లీ అభ్యర్థి గా బడేటి చంటి గారిని, పార్లమెంటు అభ్యర్థిగా పుట్టా మహేష్ యాదవ్ గారిని అఖండ విజయాన్ని చేకూర్చవలసిందిగా కోరుతున్నామన్నారు. ఎందుకంటే మనం ఈ ఐదు సంవత్సరాలు కూడా అనేక రకాలుగా ఇబ్బందులకు గురై జీవనోపాధి లేక చదువుకున్నటువంటి పిల్లలు పక్క రాష్ట్రంలో వెళ్లేటువంటి పరిసితుల్లో జరుగుతున్న ఈ ఎలక్షన్ చాలా విలువైనది.. చాలా పవిత్రమైనది.. మన తలరాతను మార్చేటువంటి ఎలక్షన్ ఇది.. మే 13 వ తేదీన ఆదమరిచి వేరే వైపు చూడకుండా మీరు లోపలికి వెళ్ళగానే రెండు ఓట్లు కూడా సైకిల్ పై వేసి పవన్ కళ్యాణ్ గారు చంద్రబాబు గారు నరేంద్ర మోడీ గారు చేస్తున్నటువంటి పోరాటానికి కృషికి మనమందరం కూడా వారి అడుగులో అడిగులు వేసి ఈ రాష్ట్రాన్ని మంచి అభివృద్ధి పథంలో నడవడానికి మనందరం కూడా సహకారం అందించాల్సిందిగా తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం, బిజేపీ పార్టీల నాయకులతో పాటు జనసేన పార్టీ జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్,ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, కార్యదర్శులు ఎట్రించి ధర్మేంద్ర, కుర్మా సరళ, 2 టౌన్ మహిళ సెక్రటరీ తుమ్మపాల ఉమా దుర్గ, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, నాయకులు బోండా రాము నాయుడు, రెడ్డి గౌరీ శంకర్, నూకల సాయి, మల్లపురెడ్డి సోంబాబు, కూనిశెట్టి మురళి, కోలా శివ, నిమ్మల రవి, కురెళ్ళ భాస్కర్, రావూరి దుర్గామోహన్, పవన్ 18వ డివిజన్ కు చెందిన స్థానిక నాయకులు పల్లి విజయ్, దాసరి బాబీ, భూపతి ప్రసాద్, క్రాంతి, బన్నీ, లెహర్, మహేష్, మధు, కొనికి మహేష్, జగ్గారావు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరికి మద్దతుగా ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: పశ్చిమ నియోజకవర్గం: కూటమి అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) గెలుపు కొరకు అక్క విజయలక్ష్మి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బిజెపి అధ్యక్షులు తిరుపతి అనూష శివాజీ ముదిరాజ్, మాజీ టీడీపీ అధ్యక్షురాలు యేదుపాటి రమణి, రామయ్య, జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్ మరియు మైనారిటీ నాయకులు అయ్యాజ్, షాహిద్, కరీముల్లా, అల్లాబక్షు, ఫైయాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నులపండుగలా బొనెల విజయచంద్ర నామినేషన్




శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం: ఎన్.డి.ఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి బొనెల విజయచంద్ర నామినేషన్ కన్నుల పండుగలా పార్వతీపురం నియోజకవర్గంలో జరిగింది. ఈ నామినేషన్కి జనసేన పార్టీ పార్వతీపురం మండల టీమ్ మండల అధ్యక్షురాలు అగూరు మణి అధ్యర్యంలో పార్వతీపురం బెలగం నుంచి పార్వతీపురం పాత బస్టాండ్ వరకు జరుగు జగన్ జరుగు జగన్ – కుర్చీ ఖాళీ చేయు జగన్, హలో ఏపీ – బై బై వైసీపీ, విజయచంద్ర గారి నాయుకత్వం వర్ధిల్లాలి అంటూ ఉత్సాహంగా నినాదాలు చేస్తూ పార్వతీపురం మండలంలో వివిధ గ్రామంలో వున్నా జనసేన పార్టీ నాయుకులు, వీరమహిళలు, జనసైనికులతో ర్యాలీగా వెళ్లి ఉమ్మడి అభ్యర్థి నామినేషన్ కు మద్దతు తెలిజేయడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

శనివారం, 27 ఏప్రిల్ 2024


## నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నరసాపురం నియోజకవర్గం యర్రంశెట్టి పాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పితాని మురళీకృష్ణ, కవురు శ్రీనివాసు, కట్టా పల్లయ్య, కంకటాల దివాకర్, గుత్తుల విక్రమ్ కుమార్, కట్టా సాయి, కంకటాల నాగేశ్వరరావు, పూతినీడి నరేంద్ర, పూతినీడి రాము, పూతినీడి సత్యనారాయణ, కట్టా కాశీ, పితాని సత్యనారాయణ, తంగెళ్ళ చంద్రరావు, పితాని పెద్దిరాజు, పితాని వెంకటేశ్వరరావు మరియు దాదాపుగా 60 మంది టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చాగంటి మురళీకృష్ణ (చిన్నా),ఆకన చంద్రశేఖర్ వలవల నాని, బందెల రవీంద్ర, యర్రంశెట్టి బాబులు, యర్రం శెట్టి హరి, యర్రం శెట్టి మధు, యడ్లపల్లి మహేష్, పులపర్తి రాంబాబు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## 21వ వార్డులో మన కోసం మన నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం 21వ వార్డులో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి కుటుంబ సభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంఛార్జి మేకల సతీష్. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, బందెల రవీంద్రబాబు, కొల్లు పెద్దిరాజు, పులి భుజంగరావు, జానా రాంబాబు, మోకా అంజిబాబు, లంక సూరిబాబు, సుంకర టీ యు నాగేశ్వరరావు, కట్టా నాగేంద్ర బాబు, గాది గంగాద్రి, గాది వెంకటేశ్వరరావు, సాయి ఉదయ భాస్కర్, గన్నాబత్తుల పండు, మల్లంపల్లి అంజి, తాడి రమేష్, ఆరేటి వేణు, లంక శివ, కొమ్మిరెడ్డి చిన్ని, లంక వినోద్, లంక నరేష్, పెన్నిడి సతీష్, మోకా చింటూ, జవ్వాది శివ, జవ్వాది శశి, వాసుకూరి సాయి, గన్నాబత్తుల చందు, గేదల సాయి, ముత్యాలపల్లి జగదీష్, మేకా వంశీ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## 55వ డివిజన్ లో సుజన చౌదరి ఎన్నికల ప్రచారం




శతఘ్ని న్యూస్: పశ్చిమ నియోజకవర్గం: కంసలి పేట 55వ డివిజన్ జనసేన, టిడిపి, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎన్.డి.ఏ బలపరిచిన బిజెపి శాసనసభ అభ్యర్థి యలమంచిలి సుజనా చౌదరితో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు మరియు విజయవాడ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి కృష్ణాజిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ నియోజకవర్గం టిడిపి నాయకులు ఎం.ఎస్ బెగ్, జనసేన నాయకులు బాడిత శంకర్, జనసేన 55వ డివిజన్ అధ్యక్షులు పల్లంటి ఆది మరియు తెలుగుదేశం, బిజెపి పార్టీల డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిట్టపల్లిలో జనసేన నాయకులు ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గంలో 5వ వార్డు మరియు సి.టి. ఎం పంచాయితీ మిట్టపల్లి గ్రామం నందు ఎన్నికల శంఖారావంలో భాగంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాషా మరియు ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి తరుపున ప్రచారం చేసిన జనసేన పార్టీ నాయకులు రామాంజనేయ లు, రాష్ట్ర జనసేన కమిటి సభ్యులు శ్రీమతి దారం అనిత. ఈ ఎన్నికల ప్రచారంలో టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీ రామ్ చిన్న బాబు, జంషీర్, దొరస్వామి నాయుడు, జనసేన నాయకులు సుప్రీం హర్ష, తొక్కోల శివ, లక్ష్మి పతి, గురు, నవాజ్, బీజేపీ కిరణ్, చల్లా నరసింహులు, చల్లా శ్రీనివాసులు, వేమన్న మరియు టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: నర్సాపురం నియోజవర్గం: జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నర్సాపురం నియోజవర్గంలో వైసీపీ పార్టీ నుండి భీమల శ్రీను మరియు ఆయన అనుచరులు భీమల సుజాత, భీమల శ్రీనివాస్, భీమల రామకృష్ణ, భీమల సత్యనారాయణ, భీమల వెంకటేశ్వరరావు, తాడి రమేష్, ఆరేటి వేణు, లంక శివ, ఎం.రాజు, సిహెచ్.రాజేష్, కందల సురేష్ కుమార్, పి.వాసు, మోక జ్యోతి, మోక సురేష్, మోకా విమల, శారద, విజయ, వెంకటలక్ష్మి, మౌనిక, రామలక్ష్మి దాదాపుగా 100 మంది టిడిపి, బిజెపి పార్టీలు బలపరిచిన నర్సాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులకు ఓట్లు అడిగే అర్హత లేదు




శతఘ్ని న్యూస్: రాజంపేట: వైసీపీ నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదని జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. శుక్రవారం కడప-చెన్నై రహదారిలోని ఇండేన్ గ్యాస్ వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం రాజంపేటలో జరిగిన టిడిపి, జనసేన, బిజెపి ప్రజాగళం బహిరంగ సభను జయప్రదం చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. వైసిపి పాలనలో ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కోల్పోయారని ఆరోపించారు.ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం, హత్యలకు పాల్పడడం వైసిపి నైజంగా మారిందని అన్నారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులను అమ్ముకోవడమే పనిగా పెట్టుకున్న వైసిపి జనంలోకి వెళ్లి ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు జిల్లా కేంద్రంతో పాటు వైద్య కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించి రాజంపేటకు అన్యాయం చేశారని, గతంలో ఆగుతున్న రైళ్లు సైతం వైసీపీ నాయకుల పాలనలో రాజంపేటలో స్టాపింగ్ లేకుండా పోయాయని విమర్శించారు.

## పవన్ కళ్యాణ్ కు మద్దతుగా దివ్యాంగుల ప్రచారం



శతఘ్ని న్యూస్: గొల్లప్రోలు, 10 వార్డ్ గాంధీ నగర్ లో శుక్రవారం దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి సంఘ దివ్యాంగులు డోర్ టు డోర్ స్వచ్ఛందంగా తిరగడం జరిగింది. పవన్ కళ్యాణ్ గారు మాట ప్రకారం దివ్యాంగులు ప్రచారం చేయడం జరిగింది. గ్లాస్ గుర్తుకు ఓటు వేయమని పవన్ కళ్యాణ్ గారికి ఉదయ శ్రీనివాస్ కి రెండు గ్లాసు గుర్తుపై వేయాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవశెట్టి శ్రీనివాసరావు, మొగులి కనక లక్ష్మి పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 27 ఏప్రిల్ 2024









## పవన్ కళ్యాణ్ కు మద్దతుగా జాని మాస్టర్ ప్రచారం

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం: గొల్లప్రోలులో పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ, గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టిన స్టార్ క్యాంపెయినర్ జాని మాస్టర్.
ఆయనతో పాటుగా డి కే చైతన్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఏప్రిల్ 2024







## ఇంటింటికీ
## జనసేన – టి.డి.పి – బీజేపీ పార్టీల త్రిశూల వ్యూహం

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం మండలం చిన్నకొండేపూడి గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ.. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజా పరిపాలన తీసుకురావడానికి.. మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గారిని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్థించిన నా సేన కోసం నా వంతు కమిటీ మెంబెర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో జనసేన–తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చింతమనేనికి మద్దతుగా ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: దెందులూరు నియోజకవర్గ జనసేన–టిడిపి–బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారంలో బాగంగా పెదవేగి మండలంలోని రమసింగవరం, న్యాయంపల్లి, గార్లమడుగు గ్రామాలలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పి.ఏ.సి) కార్యదర్శి, దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్త డా.ఘంటసాల వెంకటలక్ష్మి. ఈ ప్రచారంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బోనెల విజయ్ చంద్ర నామినేషన్

శతఘ్ని న్యూస్: పార్వతీపురం జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర భారీ నామినేషన్ ర్యాలీ అనంతరం, నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, తెలుగుదేశం పార్టీ మన్యం జిల్లా ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకటనాయుడు మరియు సీతారాం. ర్యాలీని విజయవంతం చేసిన జనసేన, తెలుగుదేశం, బిజేపి మరియు పార్వతీపురం నియోజకవర్గ ప్రజానీకం అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



## ఆకుల మనస్విని అభినందించిన బర్మా ఫణి బాబు



శతఘ్ని న్యూస్: నూజివీడు: టెన్త్ క్లాస్ ఫలితాల్లో 599 మార్కులు సాధించి నూజివీడు కీర్తిని దేశ వ్యాప్తంగా కొనియడేలా చేసిన టెన్త్ స్టేట్ ఫస్ట్ విద్యార్థిని ఆకుల మనస్విని అభినందించి, సత్కరించిన నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు. ఆయనతో పాటు జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కమిటి సభ్యులు పాశం నాగబాబు, వీరమహిళలు నీట్ల ఉమమహేశ్వరి, జక్కుల లక్ష్మి, జనసేన నాయకులు బళ్ల వీరాస్వామి, నాగరాజు, రాజు పాల్గొన్నారు.





